# పనికిమాలిన సంబంధం

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

"కుఱ్ఱాడు అన్ని విధాలా సలక్షణంగా ఉన్నాడు. మంచిదేహచ్ఛాయ. విశాలమైన నుదురు. తీరైన ముక్కు. చారెడేసి కళ్ళు నవ్వితే చక్కని పలువరస. అనుకోరాదుగాని అమ్మాయికన్న అందంగానే ఉన్నాడు. ఆనర్సు పాసయినాడో లేదో అప్పుడే నూటయాభైరూపాయల ఉద్యోగంకూడా సంపాదించాడు. చూస్తుండగానే ఇట్టే పైకొచ్చి వేలకువేలు సంపాయిస్తాడు, సందేహం లేదు." అనుకున్నది ముసలమ్మ...

"ఈయన ఎంతకాలం కాళ్ళకు బలపాలుకట్టుకు తిరిగితే ఏముంది ? నూరడిట్టే తెచ్చాడు నిక్షేపంలాంటి సంబంధం. ఎట్లాగయినా ఈకాలపు చదువుకున్న కుఱ్ఱాళ్లు అదో తరహా. నూరడు స్నేహంకొద్దీ కుఱ్ఱాడీ సంబంధానికి ఒప్పుకుంటాడు. లేకపోతే ఈయనగారి ఉద్యోగమూ, నావైభవమూ చూసి ఒప్పుకుంటాడా ఏమిటి ? హామెవ్వరాత! ఇంకా నయం ఆ—వాళ్లసంబంధానికి ఒప్పుకున్నాం కాం! అంతా అయిపోయిందనుకున్నదే! ఆముసలాయన కాస్తా పోవటంతో వెధవావిడకి కొమ్ములొచ్చి కొట్టేసింది. అన్నీ మన మంచికే వస్తాయి. రాసిపెట్టుండకపోతే పీటలమీది పెళ్లిళ్ళు తప్పిపోలేదూ ?" అనుకున్నది తల్లి ...

"నయమే! కట్నం వొద్దన్న వాజ ఈనాటి కొహడు కనిపించాడు. ప్రెత్తి వెధవా—నెత్తిన దమ్మిడీ పెడితే ఏగాని చెయ్యని ప్రెత్తి చచ్చు వెధవా—ఎన్ని వేలిస్తావనేవాడే! వేలట, వేలు! పాతరోసుకుక్కచున్నా మన కుంటూరో ఏమిటో! ఈ సంబంధానికి ముడెట్టేస్తే బాగానే ఉణ్ణు!...తీరా అంతా నిశ్చయమైనాక పెడితండ్రో, పింతండ్రో వచ్చి కట్నంమాటేమి టనడుగదు? తొందరపడకుండా ఉంటే ఇంకా బాగా ఆస్తిగల సంబంధం వస్తుందేమో?... దానిమొహం చూడు! చాటల్లే చేసుకుని ఎట్లా నూసోంది ! రామ, రామ! ఆడాళ్లంతా ఇంతే ఎదుటువాడు వెర్రికొడుకు! అయినా దాన్నవాలిసిన పని లేదులే. ఎంతరొట్టె కంత పిండి, కాస్త ఆస్తిఉన్న వాజలంతా కొమ్మెక్కి కూచుంటున్నారు. కట్నం లేకుండా ఈపెళ్లి జరిగిందో, ఆఇళ్లస్థలం కొన్నా నన్నమాటే! పెళ్లిచేసి ఇళ్లమ్ముకున్నవాళ్లని చూశామా? పెళ్లి చేసి ఇల్లు కట్టి చూపిస్తాను." అనుకున్నాడు తండ్రి.

"ఏం, నాయనా? నీకెవరైనా అక్కచెల్లెళ్లున్నారా?" అన్నది అమ్మ.

"ఇద్దరక్కలూ, ఒక పెళ్ళికావాలిసిన చెల్లెలూ ఉన్నారండి" అన్నాడు వరుడు వరుడు.

"పెద్దపిల్లల్ని ఎవరి కిచ్చారు?" చెప్పాడు.

"మీ పెద్దబావ ఏంచేస్తున్నాడు?"

"ప్రస్తుతం జైల్లో ఉన్నాడు"

"అదేం?" అన్నది అమ్మ ఆశ్చర్యంతో.

"బయటఉంటే ఏమన్నా చేస్తాడని పోలీసులు జైల్లో పెట్టారు." అన్నాడు వరుడు.

"కొంపతీసి కమ్యూనిస్టా ఏం?" అన్నాడు నాన్న.

"అవునండీ"

"చూస్తూ, చూస్తూ పిల్లను కమ్యూనిస్టు కిచ్చారుటయ్యా?"

వరుడు నవ్వాడు. "పెల్లల్నిచ్చేటప్పుడు రాజకీయపక్షాలు చూసి ఇస్తారండీ? మా నాన్న 1921లో కాంగ్రెసులో చేరిన కొత్తలోనె పెళ్లిచేసుకున్నాడు. మా తాతకు కాంగ్రెసువాళ్లంతా వెర్రివాళ్లని నమ్మకం. పిల్లనివ్వలా?"

"దానికీ దీనికీ పోలికేమిటి ? కమ్యూనిస్టులంతా హంతకులు, బద్మాషులు!" అన్నాడు నాన్న.

"ఎట్లా చెప్పగలం?" మాబావ హంతకుడు కాడు. బద్మాషూ కాడు. నాకు తెలిసినంత వరకు ఆయన చాలా మంచివాడు."

"నువుకూడా కమ్యూనిస్టుమతం పుచ్చుకున్నావా?"

"కమ్యూనిజం మత మని నాకు తెలీదే?" అన్నాడు వరుడు.

"మీ పెద్దబావతో నువు మాట్లాడతావా?"

"ఎందుకు మాట్లాడమూ? మాకు విరోధం లేదు."

వరుడు వెళ్లినాక నాన్న చెప్పేశాడు.

"ఈసంబంధం మన కొద్దు."

"అదేమండీ? చక్కని సంబంధమైతేనూ?" అన్నది అమ్మ.

"చాల్లే, చూసినట్టు చెప్పావు! వాడు కమ్యూనిస్టట?" అన్నాడు నాన్న.

"వాడు కమ్యూనిస్టని ఎవరు చెప్పారు, నాన్నా?" అన్నాడు కొడుకు.

"వాడి బావమరిది కమ్యూనిస్టుట."

"అయితే?"

"నీ చెల్లెల్ని తీసుకపోయి కమ్యూనిస్టు బావమరిది కిస్తావుట్రా?" అన్నాడు తండ్రి

పోస్టువాడు వచ్చి ఉత్తరం ఇచ్చాడు.

"నాన్నోయ్, చిన్నత్తయ్య మొగుడు పరారీ అయినాట్ట. రహస్యంగా కమ్యూనిస్టులను ఇంట్లో దాస్తున్నాడని ఎవరో చెబితే పోలీసులు ఇలు సోదా చెయ్యటానికి వస్తే దొడ్డిగోడ దూకి పారిపోయినాట్ట." అన్నాడు కొడుకు, ఉత్తరం తండ్రి కిస్తూ.

"అన్నీ వొట్టివే! రామయ్య దేవుళ్లాంటివాడు. వాడు అటువంటిపనులు చెయ్యడు" అంటూ నాన్న వాణికే చేతుల్లో ఉత్తరం పట్టుకుని చదసాగాడు.

"మీ రిక నాతో ఎప్పటికీ మాట్లాడకండి. మానాన్న నా కిటువంటి పనికిమాలిన సంబంధం చేస్తా డనుకోలేదు." అన్నది అమ్మ.

---

గనోక్యూర్
అన్ని సెగరోగములకు గంటలో గుణము
రాజమండ్రి